క్లుప్తంగా

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: భారతీయ జీవిత బీమా సంస్థ 67వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలోని ఆ సంస్థ కార్యాలయంలో డిగ్రీ కళాశాలల విద్యార్థులకు మంగళవారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ఇన్ ద న్యూ ఎరా అండ్ టెక్నాలజీ అనే అంశంపై పోటీలు జరిగాయి. న్యాయనిర్ణేతలుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని బెహరా శారద, ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ అచ్యుతవల్లి వ్యవహరించారు. విజేతలకు ఈనెల ఏడో తేదీన బహుమతుల ప్రదానం చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

విశాఖ వెళ్లి పింఛన్ అందజేత



రాజేశ్వరికి పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్ స్వప్న

ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలెం గ్రామానికి చెందిన లబ్బ రాజేశ్వరి ఆనారోగ్యంలో విశాఖపట్నం కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. గ్రామ వలంటీర్ స్వప్న మంగళవారం ఆస్పత్రికి వెళ్లి రాజేశ్వరికి వితంతు పింఛన్ అందజేసింది.

ఇంటింటా ఓటర్ సర్వే తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో శాంతి

శ్రీకాకుళం రూరల్: ఇంటింటా ఓటర్ల సర్వేను తప్పనిసరిగా చేయాలని ఆర్డీవో బొడ్డేపల్లి శాంతి అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతవరకూ జరిగిన సర్వేకు సంబంధించిన వివరాలను నాయకులకు తెలియజేశారు. ఫారం 6,7,8 కు సంబంధించిన డాక్యుమెంటేషన్‌పై వివరించారు. కొత్తగా చేరిన ఓట్లు, చేర్పులు, తొలగించిన ఓట్లపై ఆరా తీశారు. సమావేశంలో శ్రీకాకుళం, గార తహసీల్దార్లు ఎస్.వెంకట్రావు, హేమసుందర్ పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: అజ్జారాం పంచాయతీ దార పువానిపేట గ్రామంలో రూ.4 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి మంగళవారం ప్రారంభించారు. పనులు నిబంధనలు మేరకు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకరరావు, జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, ఎంపీటీసీ సభ్యులు బోర గోవిందరెడ్డి, పార్టీ నాయకుడు బోర సాయిరాంరెడ్డి పాల్గొన్నారు.

జీవామృతం తయారీపై అవగాహన



ఘన జీవామృతాన్ని తయారుచేస్తున్న రైతులు

ఎచ్చెర్ల: నేలలోని పోషకాలు అభివృద్ధి చెందడం కోసం పీఎండీఎస్, ఘన, ద్రవ, జీవామృతాలు వాడుకోవాలని ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్‌చార్జి చంద్రకళ తెలిపారు. కేశవరావుపేట గ్రామంలో అన్నెపు అమ్మన్న అనే రైతుతో ఘన జీవామృతం తయారుచేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవామృతాలను వాడటం వల్ల భూమిలోని పోషకాలు అభివృద్ధి చెంది పంటకు కావాల్సిన పోషకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పూర్ణ, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులు

ఉపాధ్యాయుడే సమాజ నిర్దేశకుడని వక్తలు కొనియాడారు. భారతదేశ మొట్ట మొదటి ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో రాధాకృష్ణన్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భావితరాల భవిష్యత్‌ను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను దుశ్శాలువలతో సత్కరించి గౌరవించారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం కల్చరల్: చైతన్య సహకార జూనియర్ కాలేజీలో జామి భీమశంకర్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు



శ్రీకాకుళం అర్బన్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న స్టార్‌వాకర్స్ ప్రతినిధులు



శ్రీకాకుళం అర్బన్ ఇందిరావిజ్ఞాన్‌భవన్‌లో డాక్టర్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



శ్రీకాకుళం: రాధాకృష్ణన్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు



రణస్థలం: ఎంపీడీఓ కార్యాలయంలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్



రణస్థలం: ఆదర్శ పాఠశాలలో హ్యాపీ టీచర్స్ డే ఆకృతిలో కూర్చొన్న విద్యార్థులు



రణస్థలం: ఎంఈఓ కార్యాలయంలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంఈఓ త్రినాథరావు, ఉపాధ్యాయులు, తదితరులు



శ్రీకాకుళం సెంట్రల్ లయన్స్‌క్లబ్‌లో గురువులను సత్కరిస్తున్న అధ్యక్షుడు రవికుమార్, ప్రతినిధులు



శ్రీకాకుళం రూరల్ : ఎంఆర్‌సీలో ఎంఈవో కృష్ణారావును సన్మానిస్తున్న సిబ్బంది



ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య



జి.సిగడాం: కేజీబీవీలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



లావేరు: లింగాలవలస జగనన్న ప్రజాసంకల్ప కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లావేరు: లావేరులో రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు



లావేరు: లావేరు హైస్కూల్‌లో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధ్యాయులు



జి సిగడాం: నిద్దాం యూపీ పాఠశాలలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్: డి.మత్స్యలేశంలో 1998 డీఎస్సీ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో సర్వేపల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్



హయాతీనగరంలోని ఎంజేపీఏపీబీసీడబ్ల్యు బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది



శ్రీకాకుళం న్యూకాలనీ: కొయ్యాం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.తవిటినాయుడును సత్కరిస్తున్న లెక్చరర్లు



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం న్యూసెంట్రల్ స్కూల్‌లో రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు దంపతులను సత్కరిస్తున్న ప్రముఖులు, పాఠశాల సిబ్బంది



శ్రీకాకుళం న్యూకాలనీ: విశాఖ పాఠశాలలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ మధుసూదన్



గుజరాతీపేట ఎస్‌బీఐ బ్రాంచ్‌లో పిల్లలవలస గ్రామ ఎంపీపీ స్కూల్ టీచర్ కూన సత్యనారాయణను సత్కరిస్తున్న బ్యాంకు సిబ్బంది



శ్రీకాకుళం న్యూకాలనీ: ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో టీచర్స్ డే వేడుకల్లో పిల్లల నృత్య ప్రదర్శన



ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావును సత్కరిస్తున్న సిబ్బంది

నేటి నుంచి కృష్ణాష్టమి వేడుకలు



మాట్లాడుతున్న లక్ష్మీపతి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని నాగావళి నది పొన్నాడ బ్రిడ్జి వద్ద ఉన్న శ్రీకృష్ణ మందిరం (ఇస్కాన్) జగన్నాథ మందిరంలో ఈ నెల ఆరు నుంచి ఎనిమిదో తేదీ వరకు మూడు రోజులు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్టు కమిటీ ప్రతినిధి లక్ష్మీపతి మంగళవారం తెలిపారు. బుధవారం భజనలు, దశావతారాలపై సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రవచనం, ఏడున కళాశాల, స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం, 8న శ్రీల ప్రభుపాదుల జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన జీవితంపై ఉపన్యాసం ఉంటుందన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని పొన్నాడ సర్పంచ్ పంచిరెడ్డి కృష్ణారావు కోరారు. ఇస్కాన్ ప్రతినిధులు అప్పలరాజు, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

మరికొన్ని చోట్ల..

నగరంలోని పలు చోట్ల కూడా ఆరు, ఏడు తేదీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరగనున్నాయి. బలగ హరేరామ మందిరంలో బుధవారం పిల్లలతో వివిధ ప్రదర్శలు, తిరువీధి నిర్వహస్తారు. అలాగే నారాయణ తిరుమల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఏడో తేదీన శ్రీకృష్ణ జయంతి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈవో శ్యామలరావు, అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు తెలిపారు.

7న శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

ఈనెల ఏడో తేదీ శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని శ్రీకృష్ణ వేషధారణ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు మిమిక్రీ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. పదేళ్లలోపు పిల్లలు పాల్గొన వచ్చన్నారు. వివరాలకు 94410 72762 నంబరును సంప్రదించాలి.

నేడు వాహనం వేలం

శ్రీకాకుళం క్రైమ్: శ్రీకాకుళం న్యూకాలనీలోని స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణలో ఓ కేసులో పట్టుబడిన ద్విచక్ర వాహనాన్ని బుధవారం ఉదయం వేలం వేయనున్నారు. ఈ మేరకు కార్యాలయ స్టేషన్ హౌస్ ఆఫీసర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వెయ్యి రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

అరసవల్లి: శ్రీకాకుళం–ఆమదాలవలస ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ లైన్ల మార్పిడి పనులు జరుగుతున్నాయి. ఈ కారణంగా రాగోలు పరిసర ప్రాంతాల్లో ఈ నెల ఏడో తేదీ ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లుగా ఈఈ బయ్యన్నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాగోలు పరిసర ప్రాంతాలైన రావిపాడు, కొత్తరోడ్డు, అక్కవరం, తోటాడ, గూడెం, వాకలవలస, లంకాం తదితర గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని ఈఈ బయ్యన్నాయుడు కోరారు.

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు



నేతేరులో మంచినీటి కుళాయిలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిల ద్వారా మంచి నీటిని అందించడం జరుగుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని నేతేరు, లక్ష్మీపురం, హనుమయ్యపేట గ్రామాల్లో మంచినీటి కుళాయిలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సూర్యనారాయణ, మండల ఏఈ బి.శివబాబు, పీఆర్ మండల జేఈ అప్పన్న, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ అలుపున రమణమ్మ, లక్ష్మీపురం, కేశవరాయునిపాలెం సర్పంచ్‌లు కొల్లి ఎల్లమ్మ, యాగాటి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆధారాలతోనే ఓట్ల తొలగింపు



వివిధ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎస్‌డీసీ మురళీకృష్ణ

- ఎచ్చెర్ల నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి మురళీకృష్ణ

రణస్థలం: ఎచ్చెర్ల నియోజవకర్గంలోని 309 పోలింగ్ కేంద్రాల పరిధిలో పక్కా ఆధారాలుంటేనే ఓట్ల తొలగింపు చేపడుతున్నామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎచ్చెర్ల నియోజకవర్గం ఓటర్లు నమోదు అధికారి పి.మురళీకృష్ణ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిధులతో మంగళవారం పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమావేశం నిర్వహించారు. పలు రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలను నమోదు చేసుకున్నారు. జే.ఆర్.పురంలో 191, 192లో పోలింగ్ కేంద్రాలను ప్రాథమిక పాఠశాల నుంచి జిల్లా పరిషత్ పాఠశాలకు మార్చాలన్నారు. కొవ్వాడ పోలింగ్ కేంద్రం 174ను చిన్న కొవ్వాడగా పేరు మార్చాలని, ఎచ్చెర్ల మండలంలోని ముద్దాడ 284 పోలింగ్ కేంద్రం పంచాయతీ భవనంలో ఉందని, దీనిని ప్రభుత్వ పాఠశాలకు, కొత్తపేటలో ఉన్న 288 పోలింగ్ కేంద్రాన్ని ముద్దాడకు మార్చాలని తెలియజేశారు. అనంతరం పాతర్లపల్లిలోని మూడు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. గత ఏడాదిలో మరణించి, ఇతర కారణాలతో తొలగింపు జరిగిన ఓట్లకు సంబంధించి క్షేత్రస్థాయిలో తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ శ్రీనివాసరావు, రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడాం తహసీల్దార్‌లు సనపల కిరణ్ కుమార్, దిలీప్ చక్రవర్తి, టి.సత్యనారాయణ, పప్పల వేణుగోపాల్, డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి



తామాడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

లావేరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని తామాడ పంచాయతీకి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారి కష్ట సుఖాలను, పంచాయతీలో ఉండే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తన వద్దకు రావాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తామాడ పంచాయతీ మాజీ సర్పంచ్ పాలిశెట్టి మధుబాబు, మాజీ ఎంపీటీసీ రఘుమండల కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు ఆర్.నారాయణరావు, పార్టీ నాయకులు మహంతి విజయలక్ష్మి, కొమ్ము సాయికుమార్, నడుపూరి రాంబాబు, పాలిశెట్టి మల్లిబాబు పాల్గొన్నారు.